# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 28 జూలై 2025 | పేజీలు 8




రోడ్డు నిర్మాణానికి ముందు ఇలా..

## బౌరంపేట్ 166లో..!

# అక్రమ రోడ్డుపై చర్యలేవి..?

- అధికారులకు సంబంధం లేదంటూ..! బాధ్యతా రహితంగా సమాధానం..!
- బడా నిర్మాణ సంస్థలకు బాసటగా..! దుండిగల్ కమిషనర్-తహాశీల్దార్..?
- సీఎంవో సిఫార్సుల మాటున.. కోట్లు విలువైన ప్రభుత్వ భూమికి ఎసరు..!

- సీఎం సన్నిహితుడికి.. సీఎంవో సిఫార్సులు..! లావణి పట్టాభూమిలో రోడ్డు నిర్మాణం..
- బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో క్రయవిక్రయాలపై తహాశీల్దార్ 2 నోటీసులు..
- రెవెన్యూ నోటీసులిచ్చిన 4 నెలల తర్వాత, కమిషనర్ లేఖతో, తహాశీల్దార్ సర్వే..
- అక్రమ రోడ్డు నిర్మాణానికి హద్దులు నిర్ధారించి ప్రభుత్వ భూమిని ధారాదత్తం..
- ఇప్పటికీ తనకేమి సంబంధం లేదంటున్న దుండిగల్ మున్సిపల్ కమిషనర్..
- 40 ఫీట్ల రోడ్డును రైతులే స్వంతంగా నిర్మిస్తున్నారని కమిషనర్ సమాధానం..!
- ఆర్డీవో విచారణకు ఆదేశించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్.!యధావిధిగా అక్రమ రోడ్డు నిర్మాణం.!
- అధికారుల సమన్వయ సహకారంతో చక్రం తిప్పుతున్న కాంగ్రెస్ నాయకుడు..!

40 ఫీట్ల రోడ్డు లేదనే కారణంతో.. గత ఎనిమిదేళ్ళుగా హెచ్ఎండిఏ అనుమతులు లభించని, వెంచర్ నిర్వాహకుల నిరీక్షణకు సీఎంవో సిఫార్సులు మార్గం చూపాయి..! దుండిగల్ మున్సిపల్ కమిషనర్, దుండిగల్ తహాశీల్దార్ చిటికెలో పనిపూర్తి చేశారు.. అయినా తమకు ఎలాంటి సంబంధం లేదని, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సమాధానం పలువురిని ఆశ్చర్యచకితులను చేస్తోంది.. ప్రస్తుతం ఆర్డీవో విచారణ కేవలం, ప్రశ్నించే వారికోసమే అన్నట్టు.. తాత్కాలిక ఉపశమనానికి మందు మాత్రమేనని విమర్శలు వస్తున్నాయి.. బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమి, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆపార్టీ నేతల గెస్ట్‌హౌస్‌ల నిర్మాణాలకు కేటాయించిన దుండిగల్ రెవెన్యూ అధికారులు..! ఇప్పుడు అదే బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిని, అధికార కాంగ్రెస్ పార్టీ నేతలకు కట్టబెట్టేది కూడా దుండిగల్ రెవెన్యూ అధికారులే..! నేతల మెప్పు పొందడానికి, రూ. కోట్లు విలువైన భూమిని ధారాదత్తం చేస్తున్నారు.. తిలాపాపం తలాపిడికెడు అన్న చందంగా..! దొంగలు దొంగలు ఊర్లు పంచుకుంటున్నారని దుమ్మెత్తిపోస్తున్నారు.. రైతుల పేరిట అక్రమార్కులతో ఒప్పందం కుదుర్చుకుని, కోట్ల కుంభకోణానికి తెర లేపుతున్నారు.. ఏదిఏమైనప్పటికీ విచారణ అధికారి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్, పారదర్శకతతో, నివేదికను కలెక్టర్‌కి సమర్పించినా..! కలెక్టర్‌కి కూడా "సీఎంవో" సిఫార్సులు ఉండవని గ్యారంటీ ఉందా..?అధికారపార్టీ నాయకుల రోడ్డు నిర్మాణం, తప్పు అని తెలిసినా, కలెక్టర్ సీఎంవో సిఫార్సులు ధిక్కరించగలరా..? విచారణ అంతా ఒక ఫార్మాలిటీ కోసమేనని విమర్శించే వారు లేకపోలేదు.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 27:

-2లో



ఏపుగా పెరిగిన వృక్షాలను నేలమట్టం చేసి.. ప్రకృతి విధ్వంసం..



యధేచ్చగా అక్రమ రోడ్డు నిర్మాణ పనులు..

## యూరియా విషయంలో ఆందోళన వద్దు



హైదరాబాద్ పెన్ పవర్: రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరా సౌరవికాసం పథకం ద్వారా గిరిజన రైతులకు సోలార్ పంపులు,

-3లో


## రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

హైదరాబాద్ పెన్ పవర్: రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి చేతిలో గుణపాఠం తప్పదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం ఓరుగల్లు పర్యటనకు వచ్చిన ఆమె హనుమకొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'రాహుల్‌గాంధీని వరంగల్‌కు

-3లో



# బౌరంపేట్ 166లో..! అక్రమ రోడ్డుపై చర్యలేవి..?



File No. B/169/2025

Dated:20-02-2025.

FORM-I

NOTICE UNDER THE RULE 3 OF THE ANDHRA PRADESH ASSIGNED LANDS [PROHIBITION OF TRANSFERS] RULES, 1977

To
Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Whereas, you are found to have assigned lands specified in the schedule below:

And whereas, it has come to notice that you have transferred the said assigned land in contravention of the provisions of the Sub-Section [2] of Section 3 of the Andhra Pradesh Assigned Land [Prohibition of Transfers] Act, 1977;

And whereas, under section 4 of the Act, this land is liable to be resumed to Government for violation of provisions contained in the Section 3 of the Act;

You are hereby directed to show cause within [fifteen] 15 days of receipt of this notice as to why the assignment made to you should not be cancelled and the land be resumed to Government.

THE SCHEDULE

| Village | Sy. No. | Extent Ac-gts | Description of the land | Name of the transferee | Nature of transfer & date | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| Bowrampet | 166 | 2-00 | Assigned Land | Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah | By the way of construction | Violated by the way of construction |


Place : Gandimaisamma-Dundigal Mandal
Date : -02-2025.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

To
Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Copy to the Mandal Girdawar, Gandimaisamam-Dundigal Mandal to serve the Notice and return served copy.

166 లావణి పట్టాభూమి కొనుగోలు దారుడు, సత్యనారాయణకు తహశీల్దార్ నోటీసు..



File No. B/169/2025

Dated:20-02-2025.

FORM-I

NOTICE UNDER THE RULE 3 OF THE ANDHRA PRADESH ASSIGNED LANDS [PROHIBITION OF TRANSFERS] RULES, 1977

To
Smt. Shakuntala Devi W/o. Satyanarayana
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Whereas, you are found to have assigned lands specified in the schedule below:

And whereas, it has come to notice that you have transferred the said assigned land in contravention of the provisions of the Sub-Section [2] of Section 3 of the Andhra Pradesh Assigned Land [Prohibition of Transfers] Act, 1977;

And whereas, under section 4 of the Act, this land is liable to be resumed to Government for violation of provisions contained in the Section 3 of the Act;

You are hereby directed to show cause within [fifteen] 15 days of receipt of this notice as to why the assignment made to you should not be cancelled and the land be resumed to Government.

THE SCHEDULE


| Village | Sy. No. | Extent Ac-gts | Description of the land | Name of the transferee | Nature of transfer & date | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| Bowrampet | 166/3 | 10-00 | Assigned Land | Sri. Janga Reddy Sri. Srinivas Reddy | By the way of construction | Violated by the way of construction |

Place : Gandimaisamma-Dundigal Mandal
Date : -02-2025.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

To
Smt. Shakuntala Devi W/o. Satyanarayana
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

దుండిగల్ తహశీల్దార్ అసైనీ శకుంతలా దేవికి ఇచ్చిన నోటీసు..



B/689/2025

DUNDIGAL MUNICIPALITY – MEDCHAL-MALKAJGIRI DISTRICT

Office of the Municipal Commissioner,
Dundigal Municipality,
Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District.

To,
The Tahsildar,
Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District,
HYDERABAD – 500 043.

Sir,

Lr No.93/DM/TPS/MMD/2025, dated 23-06-2025.

Sub: Dundigal Municipality – Town Planning Section – request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District – Regarding.

<><><>

With reference to the subject cited it is to inform you that this office has requesting you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District.

As such, you are request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District or not so as to take a decision over the issuance of said Survey Numbers.

Yours faithfully,

COMMISSIONER
Dundigal Municipality

Copy Enclosure: Sketch map Drawing.

మున్సిపల్ కమిషనర్, సర్వేకు తహశీల్దార్‌కి ఇచ్చిన లేఖ..



అక్రమ రోడ్డుపై, గత వారం మేడ్చల్ కలెక్టర్‌కి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్..

**చెప్పేవాళ్ళకి, వినేవాళ్ళు లోకువ అంటే ఇదేనేమో..! సుమారు 8 ఏళ్ళుగా (2017 నుంచి) హెచ్ఎండిఏ అనుమతులు లభించక పలువురు బిల్డర్‌లు చేతులెత్తేసిన, ప్రవేటు వెంచర్‌ల కోసం అధికారులు ఈ 40 ఫీట్ల రోడ్ల నిర్మాణానికి సహకరించడంలో..! సుమారు రూ.100 కోట్లు విలువైన, సర్వే నెం. 166/1, 166/3 లావణి పట్టాభూమిని భారీ మొత్తానికి ఒప్పందం కుదుర్చుకున్నారని,తక్షణమే చర్యలు చేపట్టాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఇచ్చిన ప్రజావాణి ఫిర్యాదులు కూడా బుట్ట దాఖలు అయినట్టు తెలుస్తోంది.. ప్రజా అవసరాలకు ప్రభుత్వ భూములు ఉపయోగించక పోయినా.. అక్రమార్కుల కోసం మొత్తం యంత్రాంగమే సహకరించడం సిగ్గుచేటు..166 ప్రభుత్వ భూమిలో, నిబంధనలకు వ్యతిరేకంగా, బౌరంపేట్ అక్రమ రోడ్డు నిర్మాణంపై హైకోర్టుకు వెళ్ళనున్నట్లు ఆకుల సతీష్ ఓ సందర్భంలో తెలిపారు..**

-

**మొదటి పేజి తరువాయి**

మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో, రైతుల పేరిట అధికారుల బరితెగింపు..! 10 ఫీట్ల బండ్ల బాటను, అక్రమార్కుల కోసం 40 ఫీట్ల రోడ్డు నిర్మాణం చేపట్టడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.. 2025 ఫిబ్రవరి 20న సర్వే నెంబర్ 166 అసైన్డ్ భూమికి "గడిల సత్యనారాయణకు"..! సర్వే నెం.166/3 ప్రభుత్వ భూమికి "శకుంతలా దేవికి" నోటీసులు జారీచేసిన తహశీల్దార్.. కమిషనర్ లేఖతో అక్రమార్కుల 40 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి సర్వేచేసి అప్పగించడం విశేషం.. కేవలం పత్రికల్లో వచ్చిన వార్తా కథనాల కోసమే, నిప్పుల మీద నీళ్ళు చల్లిన చందంగా, మల్కాజిగిరి ఆర్డీవోను కలెక్టర్ విచారణకు ఆదేశించడం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది.. విచారణలో భాగంగా సర్వే నెం.166 ప్రభుత్వ భుమిని

## రెవెన్యూ ఎన్‌వోసి లేదు..! రోడ్డుకు పర్మిషన్ లేదు..!

దుండిగల్ మున్సిపల్ అండ్ రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో, బౌరంపేట్, సర్వే నెం.166, 166/3 లావణి పట్టా భూమిలో అక్రమ రోడ్డు నిర్మాణానికి, రెవెన్యూ నుంచి "ఎన్‌వోసి" తీసుకోకుండానే, నోటీసులు ఇచ్చిన విషయాన్నే మరిచిన తహశీల్దార్, అదే ప్రభుత్వ భూమిని..! ప్రవేట్ వెంచర్‌కి హెచ్ఎండిఏ అనుమతులు లభించడం కోసం.. ప్రభుత్వ భూమి మీదుగా 40 ఫీట్ల రోడ్డు నిర్మాణం, అధికారుల వ్యూహాత్మక చర్యలే అంటూ విమర్శిస్తున్నారు.. తక్షణమే చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎమ్మార్వోకి, మున్సిపల్ కమిషనర్‌కి, జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు కూడా చేశారు.. అటు రెవెన్యూ 'ఎన్‌వోసి' లేదు.. ఇటు రోడ్డుకు పర్మిషన్ లేదు.. అంతా అధికారుల అంతర్గత సహకారాలే..?

సర్వేయర్‌తో సందర్శించి, సర్వే చేసిన ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్, దుండిగల్ తహశీల్దార్‌ను నివేదిక ఇవ్వాలని ఆదేశించడం మరీ విడ్డూరం.. బడా నిర్మాణ సంస్థలకు, హెచ్ఎండిఏ అనుమతులు లభించే మహా యజ్ఞంలో భాగమే 40 ఫీట్ల రోడ్డు నిర్మాణం..! మరోవైపు సీఎం సన్నిహితుడి మెప్పు పొందడానికే..! మేడ్చల్ జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వ భూమిని కట్టబెడుతున్నారని స్పష్టమవుతుంది.. ఈ అక్రమ రోడ్డు నిర్మాణంలో కీలకంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న దుండిగల్ తహశీల్దార్ మతీన్ నుండి విచారణ అధికారి నివేదిక కోరడం హాస్యాస్పదం.. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీవో విచారణ..! సహకరించిన ఎమ్మార్వో నివేదిక ఎలా ఉండబోతోంది..? వక్రమార్గంలో ఆగమేఘాల మీద 40 ఫీట్ల రోడ్డుకు అధికారుల అత్యుత్సాహం..? ఆర్డీవో విచారణ, తహశీల్దార్ నివేదికట, ప్రజలను మభ్యపెట్టేందుకు కాకపోతే, ఏంటో..?

## బీఆర్ఎస్ విలీనం కోసం ప్రయత్నించారంటూ సీఎం రమేశ్ ఆరోపణ.. స్పందించిన కేటీఆర్



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుందని, తమ పార్టీని మరే ఇతర పార్టీలోనూ విలీనం చేసే ప్రశ్నే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ చేసిన ఆరోపణలకు కేటీఆర్ పై విధంగా స్పందించారు. బీఆర్ఎస్ విలీనం అనే అంశం పసలేని వాదన అని కొట్టిపారేశారు.

రాజకీయ ఇరకాటంలో పడిన ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ లు ఈ విలీనం అంశాన్ని తీసుకువస్తుంటాయని విమర్శించారు. స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇప్పుడు విలీనం అంశం తెరపైకి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్ ఇద్దరూ కలిసి వస్తే తాను చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు.

## మైనర్లకు బైక్ ఇస్తున్నారా..? హైదరాబాద్‌లో అతివేగంతో వీళ్ల పరిస్థితి ఏమయ్యిందో చూడండి !



హైదరాబాద్ పెన్ పవర్:వెహికిల్ నడిపే వయసు ఉండదు, కనీసం లైసెన్స్ కూడా ఉండదు. కానీ రోడ్లపై మైనర్స్ స్టంట్స్ చేస్తూ వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కొన్నిసార్లు అతివేగంతో ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. ఆదివారం (జులై 27) హైదరాబాద్ లో జరిగిన ఘోర ప్రమాదం ఆ మైనర్ల కుటుంబాలను శోకసంద్రంలో ముంచేసింది. కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐడీపీఎల్ గాంధీనగర్ దగ్గర ఆదివారం (జులై 27) ఘోర రోడ్డు సంభవించింది. రోడ్డుపై ఆగి ఉన్న డీసీయం ను ముగ్గురు మైనర్లు అతివేగంతో బైక్ నడుపుతూ వచ్చి వెనుక నుంచి ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో శివ(18), సూరజ్ (17), బోలు(17) లకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. 108లో మల్లారెడ్డి హాస్పిటల్ కు తరలించారు. చికిత్స అందిస్తుండగా శివ(18) మృతి చెందాడు. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న సూరజ్(17)ను గాంధీ హాస్పిటల్ కు తరలించారు.ఈ ముగ్గురు యువకులు బీహార్ కి చెందిన వారిగా గుర్తించారు పోలీసులు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# యూరియా విషయంలో ఆందోళన వద్దు

- మొదటి పేజీ తరువాయి

డ్రిప్‌లు, స్ప్రింక్లర్లు ఉచితంగా అందిస్తామని... మూడేళ్లలో ఇందుకోసం రూ.12,600 కోట్లు వెచ్చిస్తామని తెలిపారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ యూరియా కొరత ఉన్నట్టు జరిగే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దన్నారు. ఆగస్టు రెండో వారంలో చేపపిల్లల పంపిణీ చేపడతామని, చెరువు గట్లపై వాటిలో పెంచే చేపపిల్లల వివరాలను ఉంచుతామని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ

జిల్లా రైతులకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూశాఖలో అవకతవకలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టులో శ్రావణ మాసం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రులు, వసతిగృహాల పర్యవేక్షణకు ప్రతి నియోజకవర్గానికి ఓ ప్రత్యేక అధికారిని నియమించి,

ప్రతినెలా వాటిని సందర్శించి నివేదికలు అందించాలన్నారు. సమీక్షలో ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, ఉభయ జిల్లాల ఎమ్మెల్యేలు, అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య, నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మువ్వా విజయబాబు, ఉభయ జిల్లాల ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి.పాటిల్, అధికారులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చి రైతు డిక్లరేషన్ చేయించిన కాంగ్రెస్ నేతలు అందులో ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదు. రైతు రుణమాఫీ 50% మందికి కాలేదు. తెలంగాణ సాధనకు ముందు 789 మంది రైతులు ఆత్మహత్య చేసుకోగా.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి 400 మంది కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున అందజేసింది. మిగతా 389 మంది కుటుంబాలకు నాలుగేళ్ల పాటు తెలంగాణ జాగృతి తరఫున నెలకు రూ.4,500 చొప్పున పింఛను అందించాం. మామునూర్ విమానాశ్రయానికి రాణీ రుద్రమదేవి పేరు పెట్టాలి. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏనాడూ జై తెలంగాణ అనని రేవంత్‌రెడ్డి నేడు రాష్ట్రానికి సీఎం కావడం ప్రజల దురదృష్టం. ఆగస్టున 6న ఆచార్య జయశంకర్ జయంతి ఉత్సవాలను వరంగల్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తాం' అని కవిత వెల్లడించారు.

## సృష్టి మోసం.. రూ. 40 లక్షలు వసూలు చేసి అసలు సరోగసీ చేయలేదు..వేరే మహిళకు పుట్టిన బిడ్డను తెచ్చి ఇచ్చారు

హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ లో సంచలనం సృష్టించిన సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అసలు టెస్ట్ ట్యూబ్ బేబీ పద్ధతి జరగలేదని..వేరే వాళ్లకు పుట్టిన బిడ్డను తీసుకొచ్చి దంపతులకు ఇచ్చినట్లు పోలీసులు తేల్చారు. టెస్ట్ ట్యూబ్ బేబీకి దంపతుల నుంచి డాక్టర్ నమ్రత 40 లక్షల వరకు తీసుకున్నట్లు చెప్పారు. ఈ కేసు వివరాలను వెల్లడించిన నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ ..గోపాలపురం లో ఓ జంట ఇచ్చిన ఫిర్యాదుతో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పై రైడ్ చేశాం. ఆన్ లైన్ లో సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ గురించి తెలుసుకుని రాజస్థాన్ కు చెందిన ఓ జంట అప్రోచ్ అయ్యింది. సరోగసి పద్ధతిలో పిల్లలు పుట్టించేందుకు రూ. 30 లక్షలు అవుతాయని డాక్టర్ నమ్రత దంపతులకు చెప్పారు. దీంతో దంపతులిద్దరు విజయవాడ వెళ్లి అక్కడ శ్యాంపిల్ ఇచ్చారు. సరోగసి కోసం అద్దె గర్భం మోసే మహిళ దొరికింది అని డాక్టర్ చెప్పారు. కొన్ని నెలల తర్వాత బాబు పుట్టాడని ఆ జంటకి చెప్పారు డాక్టర్ నమ్రత. సిజేరియన్ ద్వారా డెలివరీ అయ్యిందని చెప్పి మరో రూ. 10 లక్షలు అదనంగా వసూలు చేశారు. కొన్ని నెలల తర్వాత దంపతులకు బాబు పోలికలు అనుమానాస్పదంగాఅనిపించాయి. డీఎన్ఏ టెస్ట్ చేయాలని డాక్టర్ ను అడిగారు. ఇందుకు నమ్రత ఒప్పుకోలేదు. దీంతో దంపతులు ఢిల్లీలో డీఎన్ ఏ టెస్ట్ చేయించారు. మరొకరి డీఎన్ ఏగా తేలడంతో డాక్టర్ నమ్రత ను నిలదీశారు. అయితే




దంపతులపై నమ్రత తన కొడుకు జయంత్ తో కలిసి బెదిరింపులకు పాల్పడ్డారు.

వేరే మహిళకి పుట్టిన బిడ్డను తీసుకొచ్చి సరోగసి ద్వారా మీకు పుట్టిన బిడ్డ అని దంపతులను నమ్మించారు డాక్టర్ నమ్రత. ఢిల్లీకి చెందిన ఓ గర్భిణిని ఫ్లైట్ లో వైజాగ్ తీసుకొచ్చారు. అక్కడ డెలివరీ చేశారు..ఆమెకు పుట్టిన బిడ్డను వాళ్లకు ఇచ్చారు. బిడ్డను వద్దనుకున్న ఆ మహిళకు రూ. 90 వేలు ఇచ్చారు. డాక్టర్ నమ్రతపై రెండు రాష్ట్రాల్లో 10 కి పైగా కేసులు ఉన్నాయి. %×ఎఫ్% ఫెయిల్యూర్, సరోగసిలో అక్రమాలు వంటి కేసులు నమ్రత పై ఉన్నాయి. ఈ కేసులో ఇంకా చాలా మంది పాత్ర ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. ఈ తరహా యాక్టివిటీస్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాము. ఈ కేసుల్లో 8 మందిని అరెస్ట్ చేసాము. ఏడుగురిని రిమాండ్ కు తరలించాము అని తెలిపారు.

అనుమతి లేకుండానే

సృష్టి సెంటర్ పై రైడ్ లో తాము కూడా పాల్గొన్నామని హైదరాబాద్ %�ణవీ �ం నూ% వెంకట్ తెలిపారు. 2020 లోనే వాళ్ళ అనుమతులు క్లోజ్ అయ్యాయని చెప్పారు. హాస్పిటల్ మూసేస్తున్నాం అని చెప్పారు. వాళ్లకి క్లోజింగ్ సర్టిఫికెట్ కూడా ఇచ్చాం... అక్రమంగా టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నడుపుతున్నారు. సెంటర్ లో థియేటర్ గుర్తించాం. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సర్టిఫికెట్ ఎక్స్ పైరీ అయినా కూడా అక్రమంగా హాస్పిటల్ నడుపుతోంది. అనస్థీషియా ల్యాబ్ ఉంది.. బెడ్స్ ఉన్నాయి. 7 రకాల అనాలసిస్ చేసే ఎక్విప్మెంట్ ఉంది. డస్ట్ బిన్ చెక్ చేస్తే.. రెగ్యులర్ ప్రాసెస్ చేస్తున్నట్లు ఆధారాలు సేకరించామని అన్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా.. మూసీలో బీటెక్ విద్యార్థి గల్లంతు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈత సరదా ప్రాణం తీసింది. హాలిడే కదా అని జాలీగా ఎంజాయ్ చేద్దామనుకున్న యువకులకు సండే విషాదాంతాన్ని మిగిల్చింది. మూసీ నదిలో ఈతకు వెళ్లిన బీటెక్ విద్యార్థి మృతి చెందాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లిలో జరిగింది.

హైదరాబాద్ బోరబండ నుంచి గూగుల్ మాప్ చూసుకుంటూ రాజేంద్రనగర్ కు వచ్చిన అక్షిత్ రెడ్డి తన ముగ్గురు స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లారు. నలుగురు ఈత కొడుతుండగా.. ఒక్కసారిగా అక్షిత్ రెడ్డి మూసీలో గల్లంతయ్యాడు. అక్షిత్ రెడ్డిని కాపాడే ప్రయత్నం చేశాడు మరో స్నేహితుడు . అయితే అక్షిత్ రెడ్డిని చేయి పట్టుకొని లాగే ప్రయత్నం చేయగా.. చేతిలోని నుంచి జారిపోయాడని చెప్పాడు.

ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు డీఆర్ఎఫ్ సిబ్బంది గల్లంతైన అక్షిత్ రెడ్డి కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గల్లంతైన అక్షిత్ రెడ్డి బీటెక్ ఫోర్త్ ఇయర్ చదువుతున్నట్లు చెప్పారు.

## ఏపీలో హరిహర వీరమల్లు ఫ్రీషోలు... పవన్ సినిమాకు ఏంటీ పరిస్థితి.. ?



**హైదరాబాద్ పెన్ పవర్:**డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు సినిమా జులై 24న విడుదలైన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా రూపొందిన సినిమా ఐదేళ్ల నిరీక్షణ తర్వాత విడుదలైంది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ఈ క్రమంలో జనసేన క్యాడర్ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లే బాధ్యతలు తీసుకుంది. రాజానగరం జనసేన ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ హరిహర వీరమల్లు ఆధ్వర్యంలో ఫ్రీషో ప్రదర్శించారు.

( జూలై 27 ) 9, 10, ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థుల కోసం కోరుకొండ, సీతానగరంలో రామకృష్ణ థియేటర్, గీతా సినిమాస్ నందు హరిహర వీరమల్లు సినిమా రెండు ఫ్రీ షోలు ప్రదర్శించారు.రాజానగరంలో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఫ్రీషో వేసినట్లు తెలిపారు ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ. హరిహర వీరమల్లు సినిమాను పార్టీ క్యాడర్ జనాల్లోకి తీసుకెళ్లాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల నేపథ్యంలో ఫ్రీషో ప్రదర్శించినట్లు తెలుస్తోంది.

ఎమ్మెల్యేల ద్వారా సినిమా ఫ్రీషో ప్రదర్శించటం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ముందుండి సినిమాను ప్రమోట్ చేయటం ఏంటని ప్రతిపక్ష వైసీపీ విమర్శిస్తోంది. అధికారాన్ని అడ్డం పెట్టుకొని సినిమా నిర్మాతకు మేలు చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ విమర్శిస్తున్నారు వైసీపీ శ్రేణులు.

# ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

- సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1,02,580 క్యూసెక్కుల వరద నీరు
- ప్రస్తుతం శ్రీశైలం ఔట్ ఫ్లో 1,13,115 క్యూసెక్కులు
- నీటిని దిగువకు విడుదల




**హైదరాబాద్ పెన్ పవర్:**కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో నీటి ప్రవాహం పెరిగింది. తద్వారా సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తోంది. ఈ రెండు ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంకు 1,02,580 క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రస్తుతం శ్రీశైలం ఔట్ ఫ్లో 1,13,115 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక గేటు ద్వారా 26,698 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కులు విడుదల చేశారు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,102 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుతం 882 అడుగుల నీటిమట్టం ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు. ప్రస్తుతం ప్రాజెక్టులో 198.81 టీఎంసీలు నీరు నిల్వ ఉంది.

# తొక్కిసలాటకు అదే కారణమట

**హైదరాబాద్ పెన్ పవర్:**హరిద్వార్ లోని మాన్సాదేవి దేవాలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఆరుగురు భక్తుల మృతి చెందారు. అయితే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ముఖ్యంగా మహిళ భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి బారులు తీరారు. అయితే భక్తులు మెట్ల మార్గం వైపు వెళుతుండగా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ జరిగిందన్న ప్రచారం జరగడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగినట్లు ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. ఈ తొక్కిసలాటలో మరణించిన ఆరుగురు మహిళ భక్తులు అని అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో అనేక మంది తొక్కసలాటలో గాయపడినట్లు పోలీసు కమిషన్ వినయ్ శంకర్ పాండే తెలిపారు.




### విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో...

విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ జరిగిన మాట వాస్తవమేనని, అయితే అది వైరల్ గా మారడంతో తప్పించుకోవడానికి మహిళలు ఒక్కసారిగా ముందుకు వెళ్లడానికి ప్రయత్నించడంతో తొక్కిసలాట జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. భయాందోళనలకు గురైన భక్తులు ఒక్కసారిగా పరుగులు తీయడానికి ప్రయత్నించడంతోనే తొక్కిసలాట జరిగిందని, ఇది విషాదకరమని పోలీసులు తెలిపారు. అయితే విద్యుత్తు షాక్ ఎందుకు జరిగిందన్న దానిపై అధికారులు విచారణకు ఆదేశించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు.

### అనేక మందికి గాయాలు...

భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఈ తొక్కిసలాట జరిగినట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో అనేక మందికి గాయాలు అయినట్లు సమాచారం. తొక్కిసలాట జరిగిన వెంటనే అక్కడ భక్తులతో పాటు సిబ్బంది సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడిన భక్తులను వెంటనే ఆసుపత్రికి తరలించారు.సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. అయితే గాయపడిన వారిలో మరికొందరు పరిస్థితి ఎక్కువగా ఉందని తెలిసింది. తొక్కిసలాట జరిగినట్లు తెలిసిన వెంటనే అక్కడకు పోలీసులు, సహాయక బృందాలు చేరుకుని అక్కడ భక్తులు క్యూ లైన్ లో వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిపై దర్యాప్తు జరిపి ప్రాథమిక నివేదికను వెంటనే అందచేయాలని ఆదేశించారు.

# : ట్రంప్ మామ.. కామెడీ పీస్.. నెట్టింట వైరల్ అవుతున్న సెటైర్లు




**హైదరాబాద్ పెన్ పవర్:**డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడయిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ దేశాలను సయితం ఆశ్చర్యపోయేలా చేస్తున్నాయి. అమెరికా ఫస్ట్ అనే నినాదం కరెక్టే అయినా.. ప్రపంచానికి తానే మోనార్క్ అన్న రీతిలో బిల్డప్ బాబాయ్ గా మారిపోయాడు. ఇటీవల ఎక్కడ యుద్ధాలు జరుగుతున్నప్పటికీ ట్రంప్ ఎంట్రీతో యుద్ధం ఆగిపోయిందంటూ ట్వీట్లు చేస్తుండటంతో కామెడీని తలపిస్తుందంటున్నారు. అమెరికా అగ్రరాజ్యమే కావచ్చు. కానీ దాని హద్దులు దానికి ఉన్నాయి. అంతర్జాతీయ సమస్యలను, యుద్ధాలను పరిష్కరించడానికి అనేక సంస్థలున్నాయి. యుద్ధాలను ఎవరూ కోరుకోరు. అలాగని వాటిని ఆపే శక్తి ఎవరికీ లేదు.

**భారత్ – పాక్ మధ్య ....**

ఆ మాటంటే ట్రంప్ కాదు గదా?...యుద్ధానికి దిగిన దేశాలు ఎవరి మాట వినరు. తమంతట తాము జరిగే నష్టాన్ని గుర్తించడం, ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతుండటంతో దేశాలు వాటికవే దిగివస్తాయి. ఇటీవల భారత్ – పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో అమాయకులైన భారతీయ టూరిస్టులు మరణించడంతో ప్రధాని నరేంద్ర మోదీ ఆపరేషన్ సింధూర్ ను షురూ చేశారు. మన దేశ బలగాలు పాక్ లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశాయి. వందల సంఖ్యలో టెర్రరిస్టులు మరణించారు. అలాగే పాక్ లోని సైనిక స్థావరాలపై కూడా భారత్ దాడులకు దిగింది. అయితే చివరకు రెండు దేశాలు ఒక అవగాహనకు వచ్చి కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చాయి. అయితే రెండు దేశాల మధ్య కాల్పుల విరమణకు తానే కారకుడనని, తాను చెప్పడం వల్లనే భారత్, పాక్ లు యుద్ధానికి దిగకుండా దిగివచ్చాయని ట్రంప్ చెప్పుకున్నారు.

**తాజాగా థాయ్ లాండ్ – కంబోడియా ....**

ఇక తాజాగా థాయ్ లాండ్ – కంబోడియా మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఇప్పటికే రెండు దేశాల మధ్య జరిగిన కాల్పులలో 33 మంది మరణించారు. లక్షల సంఖ్యలో ప్రజలు నిర్వాసితులయ్యారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొని ఉండటంతో ట్రంప్ మరోసారి కామెడీ పోస్టు చేశారు. థాయ్ లాండ్ – కంబోడియా మధ్య కాల్పుల విరమణకు తానే కారణమని ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం స్కాట్లాండ్ పర్యటనలో ఉన్న ట్రంప్ ఇరుదేశాల ప్రధానులతో తాను చర్చించిన మీదటే కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని, యుద్ధం కొనసాగిస్తే అమెరికాతో వాణిజ్య ఒపపందాలు దెబ్బతింటాయని హెచ్చరించానని చెప్పుకున్నారు. ట్రంప్ కామెడీ పీస్ గా మారారని సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి.

# అనకాపల్లి టు ఫోర్త్ సిటీ.. తెలంగాణలో సెంటిమెంట్ పాలిటిక్స్




**హైదరాబాద్ పెన్ పవర్:**అనకాపల్లి బీజేపీ పార్లమెంటు సభ్యుడు సీఎం రమేష్ కు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. కౌంటర్లు ప్రతి కౌంటర్లు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రాజకీయాలను తీసుకు వచ్చి మరోసారి అధికారం చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనపడుతుంది. మరొకవైపు ఈ వివాదంలో పారిశ్రామికవేత్త, కాంట్రాక్టరు సీఎం రమేష్ పేరు తెలంగాణ రాజకీయాల్లోకి వచ్చింది. వాస్తవానికి సీఎం రమేష్ టీడీపీలో ఆది నుంచి కొనసాగుతూ 2019 ఎన్నికల తర్వాత బీజేపీలో చేరిపోయారు. ఇప్పటి వరకూ సీఎం రమేష్ నాయుడు ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయలేదు. రాజ్యసభ సభ్యుడిగానే ఎన్నికయ్యారు.

**ఇతర రాష్ట్రాల్లో చేసే సంస్థగా....**

తొలిసారిగా సీఎం రమేష్ బీజేపీ అభ్యర్థిగా కడప నుంచి కాకుండా అనకాపల్లి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం అనకాపల్లి బీజేపీ ఎంపీగా ఉన్న సీఎం రమేష్ కు చెందిన రిత్విక్ కన్‌స్ట్రక్షన్ అటు ఆంధ్రప్రదేశ్ లోనూ, ఇటు తెలంగాణలోనూ అనేక కాంట్రాక్టులు చేపట్టినట్లు చెబుతున్నారు. ఏపీలో పనులు చేపడితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ తెలంగాణలో పనులు చేపట్టడంతోనే వివాదానికి కారణమయింది. నిజానికి ఏ1 కాంట్రాక్టు సంస్థ రాష్ట్రాలతో సంబంధం లేకుండా ఎక్కడైనా పనులు చేపట్టవచ్చు. ఎందుకంటే అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రల్లో కూడా తెలుగు వారికి చెందిన కాంట్రాక్టు సంస్థలు పనులు చేపట్టాయి.

**టెండర్లు దక్కించుకుని...**

ఎందుకంటే టెండర్లు దక్కించుకుని ఎక్కడైనా ఏ సంస్థ అయినా పనులు చేపట్టే అవకాశముంటుంది. కానీ తెలంగాణ విషయానికి వచ్చేసరికి కొంత తేడా వస్తుంది. 2014 కు ముందు వరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్న ప్రాంతం రెండుగా విడిపోవడంతో సెంటిమెంట్ వర్క్ అవుట్ అవుతుంది. ఏపీ రాజకీయ పార్టీలు, తెలంగాణ పొలిటికల్ పార్టీలుగా విడిపోయాయి. అందుకే ఇప్పుడు సీఎం రమేష్ అంశం తెలంగాణలో వివాదంగా మారింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో సీఎం రమేష్ ప్రమేయం ఉందని కేటీఆర్ ఆరోపించడంతో పాటు ఫోర్త్ సిటీలోనూ పదహారు వందల కోట్ల రూపాయల పనులు తీసుకున్నారని అనడంతో రగడగా మారింది.

**నిబంధనల మేరకేనని...**

తెలంగాణ ప్రాంతంలో బీజేపీ ఎంపీ, మొన్నటి వరకూ టీడీపీలో ఉన్న సీఎం రమేష్ ఆ పనులను దక్కించుకోవడాన్ని కేటీఆర్ తప్పు పడుతున్నారు. ఏపీకి చెందిన టీడీపీ నేతలు, బీజేపీ నేతలతో రేవంత్ రెడ్డికి ఉన్న సంబంధాలను గురించి తెలంగాణ ప్రజలకు తెలియజెప్పడంలో భాగంగా సీఎం రమేష్ ను బయటకు తీసుకు వచ్చారు. ఈ నేపథ్యంలోనే సీఎం రమేష్ కూడా కేటీఆర్ పై విరుచుకుపడ్డారు. బీజేపీలో విలీనం చేయడానికి కేటీఆర్ ప్రయత్నం చేశారంటూ ఆయన చెప్పి దీనికి కౌంటర్ ఇచ్చారు. ఇలా సెంటిమెంట్ తో గులాబీ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నిస్తుండగా, సీఎం రమేష్ మాత్రం నిబంధనల ప్రకారమే తనకు దక్కినట్లు పరోక్షంగా ఒప్పుకోవడం ఇక్కడ విశేషం. మొత్తం మీద మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు సీఎం రమేష్ కాంట్రాక్టు రూపంలో బయటకు వచ్చినట్లు కనిపిస్తున్నాయి. మరి అవి ఏ మేరకు పనిచేస్తాయన్నది చూడాల్సి ఉంది.

# ఇది కదా తెలివైన బిజినెస్ అంటే.. పాత ఫోన్లు, ల్యాప్ టాప్‌ల్లో.. బంగారం ఉంటదని తెలియక పారేస్తున్నాం.. కానీ వీళ్లు కోట్లు సంపాదిస్తున్నరు !




హైదరాబాద్ పెన్ పవర్:పాత ల్యాప్‌టాప్, మూలన పడ్డ టీవీ, పాడైపోయిన ఫోన్.. సరిగ్గా వెతికితే ఇంట్లో ఇలాంటి వాడని ఎలక్ట్రానిక్ వస్తువులు చాలానే ఉంటాయి. చాలామంది వాటితో ఎలాంటి ఉపయోగం లేకపోయినా రకరకాల కారణాల వల్ల పారేయడానికి ఇష్టపడరు. కానీ.. అలా పనికిరాని వస్తువుల్లో బంగారం, వెండి లాంటి విలువైన మెటల్స్ ఉంటాయి. వాటిని ఆ పరికరాల నుంచి వేరు చేసేందుకే అటెరో అనే స్టార్టప్ పెట్టారు ఇద్దరు బ్రదర్స్. ఆ మెటల్స్‌ని మళ్లీ ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు అమ్మి డబ్బు సంపాదిస్తున్నారు. పండగలప్పుడు ఇంట్లో సామాన్లు సర్దుతుంటే అల్మారాల్లో ఎన్నో పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులు కనిపిస్తుంటాయి. వాటి లోపల విలువైన బంగారం, వెండి, లిథియం, కోబాల్ట్ లాంటివి ఉంటాయి. వాటిని బయటికి తీసి మళ్లీ ఫోన్లు, ఎలక్ట్రిక్ కార్లు, సోలార్ ప్యానెల్స్ లాంటి వాటిలో వాడొచ్చు. కానీ.. ఈ విషయం తెలియక చాలామంది పనికిరాని వస్తువులను చెత్తకుప్పల్లో పారేస్తుంటారు. చెత్త నిర్వహణ సరిగ్గా లేకపోతే అలాంటివన్నీ లోతట్టు ప్రాంతాల్లో పేరుకుపోయి కాలుష్యానికి దారితీస్తాయి.

ప్రపంచంలో ఈ వేస్ట్‌ని ఉత్పత్తి చేసే మూడో అతిపెద్ద దేశం మనదే. ఏటా 3.2 మిలియన్ టన్నులకు పైగా పరికరాలు ఈ వేస్ట్‌గా మారుతున్నాయి. వాటిలో దాదాపు 95 శాతం వేస్ట్‌ని ప్రాపర్‌గా రీసైకిల్ చేయడం లేదు. వాటి నుంచి వచ్చే సీసం(లెడ్), పాదరసం(మెర్క్యూరీ) లాంటివి వాటర్ టేబుల్‌ని కలుషితం చేస్తాయి. సరైన పద్ధతిలో రీసైకిల్ చేస్తే.. మైనింగ్‌తోపాటు మన దేశం దిగుమతులపై ఆధారపడటాన్ని కూడా తగ్గించవచ్చు. అదే పని అటెరో స్టార్టప్ చేస్తుంది.

**పాత ల్యాప్‌టాప్.. కొత్త మార్గం**

రోహన్, నితిన్ గుప్తాలు వాడుతున్న ఒక ల్యాప్‌టాప్ 2007లో పాడైపోయింది. దాన్ని చెత్తలో పారేస్తే జరిగే నష్టం గురించి వాళ్లకు తెలుసు. అందుకే ఎలక్ట్రానిక్ వేస్ట్‌ని రీసైక్లింగ్ చేసేవాళ్లకు ఇవ్వాలి అనుకున్నారు. కానీ.. అలాంటివాళ్లు దొరకకపోవడంతో "ల్యాప్‌టాప్‌ను పారవేయడానికి సురక్షితమైన మార్గాలు ఏంటి?" అని గూగుల్‌లో వెతికారు. వాళ్లకు రీ సైకిల్ చేయడానికి మించిన పరిష్కార మార్గం కనిపించలేదు.

అందుకే వినూత్నమైన, పర్యావరణ అనుకూల పరిష్కారాలను వెతికారు. కొన్ని నెలల రీసెర్చ్ తర్వాత టెలివిజన్ సెట్లు, కంప్యూటర్ మానిటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, కీబోర్డులు, మౌస్‌లు, కేబుల్స్, సర్క్యూట్ బోర్డులు, బల్బులు, కాలిక్యులేటర్లు, ఫోన్లు, డీవీడీలు.. మొదలైన ఎలక్ట్రానిక్ స్క్రాప్‌కు ఎండ్%-%టు%-%ఎండ్ రీసైక్లింగ్ పరిష్కారాలను అందించడానికి అటెరో రీసైక్లింగ్ పేరుతో ఒక స్టార్టప్‌ని స్థాపించారు. వేస్ట్ నుంచి బంగారం నితిన్ ఐఐటీ ఢిల్లీ నుంచి బీటెక్ పట్టా అందుకున్నాడు. రోహన్ ఆర్ఈసీ జైపూర్ నుంచి కెమికల్ ఇంజినీరింగ్‌లో బీఈ గ్రాడ్యుయేట్ చేశాడు. ఇద్దరూ కలిసి ఈ%-%వ్యర్థాల నుంచి 98శాతం మెటల్స్‌ని తీయగల మెకానికల్, హైడ్రోమెటలర్జికల్ టెక్నాలజీలతో ఒక ప్రత్యేకమైన రీసైక్లింగ్ ప్రక్రియను డెవలప్ చేశారు. ఈ ప్రక్రియలో కార్బన్ డయాక్సైడ్ కూడా చాలా తక్కువగా వెలువడుతుంది. మన దేశంలో ఈ%-%వేస్ట్ గురించి పెద్దగా అవగాహన లేని ఆ టైంలోనే ఈ ఇద్దరు అన్నదమ్ములు దాని నుంచి బంగారం, వెండి, రాగి, అల్యూమినియం, లిథియం, కోబాల్ట్, మాంగనీస్, నికెల్ లాంటి లోహాలను తీసి, మార్కెట్‌లో అమ్మడం ప్రారంభించారు.

"మేము కంపెనీ పెట్టేటప్పటికి దీనిపై చాలామందికి అవగాహన లేదు. పాత ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లాంటివాటిని నిర్లక్ష్యంగా ఎక్కడపడితే అక్కడే పారేసేవారు. లేదంటే స్క్రాప్ డీలర్లకు అమ్మేవాళ్లు. వాళ్లు ఏమాత్రం సురక్షితం కాని పద్ధతుల్లో రీసైక్లింగ్ చేసేవాళ్లు. దాంతో చాలామంది తీవ్రమైన ఆరోగ్యం పాలయ్యారు. పర్యావరణ ప్రమాదాలు జరిగాయి" అని నితిన్ చెప్పుకొచ్చాడు.

**నేరుగా అమ్ముకోవచ్చు**

మొదట్లో ఈ వేస్ట్‌ని రకరకాల పద్ధతుల్లో సేకరించారు. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన ఈ వేస్ట్ రీసైకిలర్లతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఏడు జనవరిలో భారతదేశ అసంఘటిత స్క్రాప్ మార్కెట్‌ను డిజిటలైజ్ చేసే ఒక ప్లాట్‌ఫామ్‌ని తీసుకొచ్చారు. దానికి 'మెటల్ మండి' అని పేరుపెట్టారు. ఇది ఏఐతో పనిచేస్తుంది. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న స్క్రాప్ డీలర్లు మెటల్ స్క్రాప్‌ను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా కంపెనీకి అమ్ముకోవచ్చు. ప్రస్తుతం అటెరోకు 70 శాతం ఈ%-% వేస్ట్ మెటల్‌మండి ద్వారానే వస్తోంది. అటెరో ద్వారా 2024లో 'సెల్‌స్మార్ట్' పేరుతో డైరెక్ట్%-%టు%-%కన్స్యూమర్ (డీ2సీ) ప్లాట్‌ఫామ్‌ని కూడా స్థాపించారు. ఇందులో ఎవరైనా తమ పాత ఫోన్ల నుంచి ఎయిర్ కండిషనర్ల వరకు అన్ని రకాల ఎలక్ట్రానిక్స్‌ని అమ్ముకోవచ్చు. డోర్ స్టెప్ పికప్ సర్వీస్ కూడా ఉంది. అటెరో ఇన్‌పుట్ వాల్యూమ్‌లో 10 శాతం వరకు 'సెల్‌స్మార్ట్' నుంచి వస్తోంది.

**ఎన్నో కంపెనీల నుంచి ఆర్డర్లు**

ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో అత్యాధునిక సౌకర్యాలతో రీసైక్లింగ్ ప్లాంట్ ఏర్పాటుచేశారు. 2025 నాటికి అటెరో దేశంలోని ప్రముఖ ఈ- వేస్ట్, లిథియం-అయాన్ బ్యాటరీ రీసైక్లింగ్ కంపెనీగా అవతరించింది. గత నాలుగేండ్లలో కంపెనీ బాగా అభివృద్ధి చెందింది. ఇప్పటివరకు 5 లక్షల మెగా టన్నులకుపైగా ఈ%-%వేస్ట్‌ని, సుమారు పదివేల మెగా టన్నుల లిథియం-అయాన్ బ్యాటరీలను రీసైకిల్ చేసి భారతదేశపు అతిపెద్ద ఎలక్ట్రానిక్ వేస్ట్ రీసైకిలర్‌గా ఎదిగింది. గడిచిన నాలుగేండ్లలో అటెరో ఆదాయం 30 రెట్లు పెరిగింది. దీనికి ఏసర్, ఎల్‌జి, గోద్రేజ్, రిలయన్స్ జియో, ఎంజి మోటార్స్, మారుతి లాంటి పెద్ద కంపెనీల నుంచి ఆర్డర్లు వస్తుంటాయి.

**మొదటి కంపెనీ**

పరిమాణం, ఆకారంతో సంబంధం లేకుండా పర్యావరణ అనుకూల పద్ధతిలో లిథియం-అయాన్ బ్యాటరీలను రీసైకిల్ చేసిన మొదటి కంపెనీ వాళ్లదే అని నితిన్, రోహన్ బ్రదర్స్ చెప్తున్నారు. అటెరో ఇప్పుడు చాలా దేశాలకు విస్తరించింది. అమెరికా, దక్షిణ కొరియా, యూరప్‌లలో ఆఫీస్‌లు కూడా ఉన్నాయి. అంతేకాదు.. అటెరో 46 గ్లోబల్ పేటెంట్లను కూడా పొందింది. రీసైక్లింగ్ చేస్తున్నందుకు కార్బన్ క్రెడిట్‌లను పొందిన ప్రపంచంలోని ఏకైక సంస్థ ఇది.

# వాజ్?పేయికి, మోదీకి పొంతనే లేదు.. కార్గిల్ యుద్ధం నాటి పరిస్థితులతో పోల్చుతూ కాంగ్రెస్ విమర్శలు



హైదరాబాద్ పెన్ పవర్:పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలను కార్గిల్ యుద్ధ కాలం నాటి పరిస్థితులతో పోల్చుతూ బీజేపీపై తీవ్ర విమర్శలకు దిగారు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్. అప్పటి ప్రధాని వాజ్ పేయా కి.. ప్రస్తుత ప్రధాని మోదీకి పొంతనే లేదని.. అప్పటి బీజేపీ, ఇప్పటి బీజేపీకి చాలా వ్యత్యాసం ఉందని అన్నారు. ఆదివారం (జులై 27) పహల్గాం దాడి, కార్గిల్ యుద్ధాలను పోల్చుతూ బీజేపీపై దాడికి దిగారు ఆయన.

కార్గిల్ యుద్ధం తర్వాత రివ్యూ కోసం నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసిన వాజ్ పేయి నిర్ణయాన్ని కోట్ చేస్తూ.. ఆ ప్రధానికి, ప్రస్తుత ప్రధానికి మోదీకి చాలా తేడా ఉందని అన్నారు. 1999 లో కార్గిల్ యుద్ధం ముగిసిన తర్వాత సమీక్ష కోసం వాజ్ పేయా ప్రభుత్వం నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుత విదేశీ వ్యవహారాల మంత్రి తండ్రి అయిన కె.సుబ్రహ్మణ్యం ఆ కమిటీకి అధ్యక్షత వహించారు. 1999 డిసెంబర్ 15న ఆ కమిటీ రిపోర్ట్ సబ్మిట్ చేసింది. 2000 ఫిబ్రవరి 23 న అప్పటి ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టింది. దానిపై చర్చ కూడా జరిగింది. అప్పటి ప్రధాని వేరు.. ఆ బీజేపీ వేరు.. అప్పటి రాజకీయ పరిస్థితులు వేరు.. అని కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జైరాం రమేష్ ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఆపరేషన్ సిందూర్ పై మరొక్క రోజులో పార్లమెంటులో చర్చ జరగనున్న సందర్భంలో జైరాంరమేష్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. సోమవారం (జులై 28) లోక్ సభలో చర్చ జరగనుండగా.. ఆ తర్వాతి రోజు రాజ్యసభలో చర్చిస్తారు. అయితే ఏప్రిల్ 22న జరిగిన దాడికి సంబంధించిన దుండగులను ఇప్పటికీ పట్టుకోకపోవడంతో బాధితులకు న్యాయం చేయలేకపోయారని విమర్శించారు.పహల్గాం దాడిలో పాల్గొన్న టెర్రరిస్టులు పూంచ్ దాడి (డిసెంబర్ 2023), గంగాగిర్, గుల్మార్గ్ (అక్టోబర్ 2024) దాడులకు పాల్పడ్డారని.. వారిని ఇప్పటికీ శిక్షించలేకపోయారని అన్నారు. దాడి జరిగిత తర్వాత ప్రధాన మంత్రి ఆల్ పార్టీ మీటింగ్ లో పాల్గొనకపోవడం దారుణమని అన్నారు. ప్రధాని ఆధ్వర్యంలో ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ.. రక్షణ శాఖ మంత్రి అధ్యక్షత వహించారని.. ఇంటెలిజెన్స్ వైఫల్యంపై సమాధానం చెప్పలేకపోయారని విమర్శించారు. ఇండియా-పాకిస్తాన్ కాల్పుల విరమణ తన వల్లనే జరిగిందని చెప్పిన ట్రంప్.. పాక్ ఆర్మీ చీఫ్ తో లంచ్ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ ను నేను ఆపానని మే 10 నుంచి ట్రంప్ దాదాపు 26 సార్లు చెప్పుకున్నారు. యుద్ధం ఆపకపోతే ట్రేడ్ ఆపేస్తానని.. మరోవైపు ఇండియాకు చెందిన ఐదు ఫైటర్ జెట్లు కూలిపోయినట్లు ట్రంప్ చెప్పారు. అదే విధంగా యూఎస్ సెంట్రల్ కమాండ్ జనరల్.. పాకిస్తాన్ తమకు కౌంటర్ టెర్రరిజంలో ప్రధాన భాగస్వామి అని చెప్పడం, నిన్నటికి నిన్న పాకిస్తాన్ ఉప ప్రధాని సమక్షంలో యూఎస్ సెక్రెటరీ పాకిస్తాన్ ను పొగడటం.. వీటిపై మోదీ స్పందనేదని ప్రశ్నించారు.

# హైదరాబాద్‌లో మరో స్పెర్మ్ క్లినిక్ నిర్వాకం.. వీర్యం డొనేట్ చేసినందుకు ఎంత ఇస్తున్నారంటే..




**హైదరాబాద్ పెన్ పవర్:**సికింద్రాబాద్: అక్రమంగా ఐవీఎఫ్ విధానాలను అనుసరిస్తున్న మరొక టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రం (ఇండియన్ స్పర్మ్ టెక్) బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇండియన్ స్పర్మ్ టెక్?లో అద్దె గర్భాల కోసం అక్రమంగా వీర్యాన్ని, అండాలను సేకరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్?లోని ఇండియన్ స్పర్మ్ టెక్ మేనేజర్ పంకజ్ సోనీని కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు చేర్చారు. ఈ కేసులో ఇప్పటివరకు ఏడు మందిని గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు.

గత కొంతకాలంగా ఇండియన్ స్పర్మ్ టెక్ నుంచి సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్?కు సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఈ ఇండియన్స్ స్పర్మ్ టెక్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్?ను నడుపుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. పంకజ్, సంపత్, శ్రీను, జితేందర్, శివ, మణికంఠ, బోరోలను పోలీసులు అరెస్ట్ చేశారు.

వీర్యకణాలను, అండాలను గుజరాత్, అహ్మదాబాద్, మధ్యప్రదేశ్?లోని ఐవీఎఫ్ కేంద్రాలకు తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో వాస్తవాలు వెలుగుచూశాయి. ఇండియన్ స్పెర్మ్ టెక్ క్లినిక్‌లో పోలీసులు దాడులు చేయగా ఈ నిర్వాకం వెలుగులోకి వచ్చింది. అహ్మదాబాద్‌లోని ఫెర్టిలిటీ సెంటర్ కోసం హైదరాబాద్‌లో స్పెర్మ్ సేకరిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. స్పెర్మ్ డోనర్లకు 4 వేల రూపాయల వరకు ఈ ఇండియన్ స్పెర్మ్ టెక్ క్లినిక్ చెల్లింపులు చేసినట్లు తేలింది.

# ఆరు రోజుల తర్వాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన సీఎం స్టాలిన్

ఇటీవల అస్వస్థతకు గురైన స్టాలిన్
వాకింగ్ చేస్తుండగా కళ్లు తిరిగిన వైనం
అపోలో ఆసుపత్రిలో చేరిక
యాంజియోగ్రామ్ నిర్వహించిన డాక్టర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:**తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ ఆదివారం సాయంత్రం చెన్నైలోని అపోలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆరు రోజుల క్రితం ఆయనకు ఒక్కసారిగా కళ్ళు తిరగడంతో ఆసుపత్రిలో చేరారు. 72 ఏళ్ల స్టాలిన్ జూలై 21 ఉదయం వాకింగ్ చేస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనను చెన్నైలోని థౌజండ్ లైట్స్ ప్రాంతంలోని అపోలో ఆసుపత్రికి తరలించారు.

ఆసుపత్రిలో ఉన్న సమయంలోనూ ముఖ్యమంత్రి సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, తన ఆసుపత్రి బెడ్ నుంచే ప్రభుత్వ వ్యవహారాలను పర్యవేక్షించారు.

వైద్య బృందం ప్రకారం, ప్రాథమిక పరీక్షలలో ఆయన గుండె కొట్టుకోవడంలో స్వల్ప హెచ్చుతగ్గులు గుర్తించారు. దీంతో ఆయన గుండె ఆరోగ్యాన్ని మరింత క్షుణ్ణంగా అంచనా వేయడానికి యాంజియోగ్రామ్ నిర్వహించారు. అపోలో ఆసుపత్రి విడుదల చేసిన మెడికల్ బులెటిన్‌లో, వైద్యులు స్టాలిన్ చికిత్సకు బాగా స్పందించి పూర్తిగా కోలుకున్నారని పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అపోలో హాస్పిటల్స్‌లోని నిపుణుల బృందం పర్యవేక్షణలో తన చికిత్సను పూర్తి చేసుకున్నారు. ఆయన ఇప్పుడు పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారు ఈ రోజు సాయంత్రం డిశ్చార్జ్ చేస్తున్నాం" అని ప్రకటనలో తెలిపారు.కాగా, కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సీఎం స్టాలిన్ కు సూచించారు. "వైద్య సలహా మేరకు, ముఖ్యమంత్రి సాధారణ పరిపాలనా బాధ్యతలను తిరిగి ప్రారంభించే ముందు మూడు రోజుల పాటు విరామం తీసుకుంటారు" అని ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ముఖ్యమంత్రి స్టాలిన్ ఆసుపత్రి నుంచి బయలుదేరారు.

## ఛత్తీస్ గఢ్ లో మరో ఎన్ కౌంటర్... నలుగురు మావోల మృతి

బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు
మృతులపై రూ.17 లక్షల రివార్డు
భారీగా ఆయుధాలు స్వాధీనం



**హైదరాబాద్ పెన్ పవర్:**ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు. మృతులపై మొత్తం రూ. 17 లక్షల రివార్డు ఉంది.డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ దళాలు బాసగూడ, గంగలూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని దక్షిణ-పశ్చిమ కారిడార్‌లో మావోయిస్టుల కార్యకలాపాలపై నిర్దిష్ట నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ ప్రారంభించాయి. నిన్న సాయంత్రం ప్రారంభమైన కాల్పులు రాత్రంతా అడపాదడపా కొనసాగాయి. మృతి చెందిన మావోయిస్టులను హుంగా, లక్కె, భీమే, నిహాల్ అలియాస్ రాహుల్ గా గుర్తించారు. వీరంతా నిషేధిత సీపీఐ (మావోయిస్టు) సౌత్ సబ్ జోనల్ బ్యూరోకు చెందినవారని అధికారులు తెలిపారు.ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి భద్రతా సిబ్బంది భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, ఒక ఇన్‌సాస్ రైఫిల్, ఒక .303 రైఫిల్, ఒక 12 బోర్ గన్, ఒక బీజీఎల్ లాంచర్, ఒక సింగిల్ షాట్ 315 బోర్ రైఫిల్, ఒక ఏకే-47 ఉన్నాయి. అనేక మ్యాగజీన్‌లు, లైవ్ రౌండ్లు, గ్రనేడ్‌లు, బీజీఎల్ సెల్‌లు, మావోయిస్టు సాహిత్యం, నిత్యావసర వస్తువులు కూడా స్వాధీనం చేసుకున్నారు.


## రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్న భారాస నేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలోని గురుకుల, ప్రభుత్వ పాఠశాలల్లో పొరపాటున ఎలాంటి ఘటనలు జరిగినా భారాస నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారంచేస్తూ రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తుండటం దారుణమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఉయ్యాలవాడ మహాత్మా జ్యోతిబాపులే బాలికల గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఆదివారం ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డితో కలిసి నాగర్‌కర్నూల్ జనరల్ ఆసుపత్రిలో మంత్రి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని భోజన గది, పరిసరాలను పరిశీలించారు. ప్రిన్సిపల్ లలిత సమక్షంలో విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. "గత భారాస ప్రభుత్వ పాలనాకాలంలో అన్ని కస్తూర్బా, గురుకుల పాఠశాలల్లో 1,023 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతోపాటు పలువురు మృతిచెందిన విషయం హరీశ్‌రావుకు గుర్తులేదా" అని ప్రశ్నించారు. సరైన భవనాలు లేకుండా పాఠశాలలు ప్రారంభించడం వల్ల ప్రస్తుతం ఒక్కో పాఠశాల సముదాయంలో రెండు, మూడు మండలాలకు సంబంధించిన బడులు నిర్వహించడంతో విద్యార్థులు కొంతవరకు ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధిక నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడం దురదృష్టకరమన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి.. బాధ్యులను సస్పెండ్ చేస్తామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జనరల్ ఆసుపత్రి సిబ్బంది మెరుగైన వైద్యసేవలు అందించడంతోనే విద్యార్థినులు త్వరగా కోలుకున్నారని తెలిపారు.

# కాంగ్రెస్ మంత్రుల్లో గుబులు..?

# ముఖ్యమంత్రిపై అనుమానాలు రేకెత్తించిన బీఆర్ఎస్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫోన్ ట్యాపింగ్ తెలంగాణ పాలిటిక్స్ ట్రెండింగ్ టాపిక్ గా మారింది. బీఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ కాంగ్రెస్ సర్కార్ సిట్‌తో దర్యాప్తు చేయిస్తోంది. దీనిపై రివర్స్ అటాక్ ప్రారంభించింది . మంత్రులతోపాటు అపోజిషన్ లీడర్ల ఫోన్లను ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ట్యాప్ చేయిస్తున్నారని బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలతో రాజకీయం వేడెక్కుతోంది. ఫోన్ ట్యాంపింగ్ కేసుపై విచారణ చేయిస్తున్న ప్రభుత్వం.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఉచ్చు బిగించేలా అడుగులు వేస్తోందన్న ప్రచారం జరుగుతోంది. రోజుకో లీకు ఇస్తూ బీఆర్ఎస్ నేతలను సైతం కేటీఆర్ నమ్మలేదని, వారిలో అసంతృప్తి చెలరేగేలా ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందని అంటున్నారు. దీంతో కేటీఆర్ రివర్స్ అటాక్ కు ప్లాన్ చేసినట్లు అనుమానిస్తున్నారు.




**రేవంత్ రెడ్డిని ఇరికించేలా బీఆర్ఎస్ ప్లాన్**

కాంగ్రెస్ వ్యూహాలకు చెక్ చెప్పేలా అడుగులు వేస్తున్న బీఆర్ఎస్ తాము ఫోన్ ట్యాప్ చేయలేదని చెప్పడం కంటే, అదే ఉచ్చులోకి సీఎం రేవంత్ రెడ్డి లాగాలని భావిస్తుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తమపై ఫోన్ ట్యాపింగ్ బురద జల్లుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు అదే పని చేస్తున్నారని ప్రచారం చేయడం ద్వారా ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలోకి నెట్టేయాలని గులాబీ నేతలు ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇందుకు కాంగ్రెస్ అంతర్గత విభేదాలను అస్త్రంగా చేసుకున్నారని అంటున్నారు. తన పదవికి ఎసరు పెడతారేమోనన్న అనుమానంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేతలు, మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయడం ద్వారా కాంగ్రెస్ సీనియర్లలో అనుమానాలు రేకెత్తించాలని బీఆర్ఎస్ భావిస్తోందని అంటున్నారు. ఈ క్రమంలోనే ఫోన్ ట్యాపింగ్‌పై లైడిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరినట్లు చెబుతున్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ నేత, రిటైర్డ్ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరో అడుగు ముందుకేసి కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ కూడా సీఎం ట్యాప్ చేయిస్తున్నారని చెప్పడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

**రివర్స్ అటాక్ ఎంచుకోవడానికి కారణమిదేనా?**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విమర్శలు కూడా బీఆర్ఎస్ వ్యూహంగానే చెబుతున్నారు. తన భార్య ఫోన్‌ను కూడా ట్యాప్ చేస్తున్నారని.. 16 మంది హీరోయిన్ల ఫోన్లు కూడా రహస్యంగా వింటున్నారని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర సంచలనంగా మారాయి. ఈ విమర్శల ద్వారా బీఆర్ఎస్ పై వస్తున్న ఆరోపణల నుంచి ప్రజల దృష్టి మళ్లించడమే లక్ష్యంగా కనిపిస్తోందని అంటున్నారు. తమ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరగలేదని..ఒకవేళ ట్యాపింగ్ జరిగినా తనకు సంబంధం లేదని కేటీఆర్ ఎంత చెప్తున్నా అనుకున్నంతగా ప్రజల్లోకి వెళ్లడం లేదని, సిట్ దర్యాప్తుపై లీకులతో అడ్డగోలు ప్రచారం జరుగుతోందని గ్రహించిన బీఆర్ఎస్ అధినాయకత్వం రివర్స్ అటాక్ చేయడమే మేలన్న ఆలోచనకు వచ్చిందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇద్దరు మంత్రులు మాట్లాడుకున్న ఫోన్ సంభాషణను సీఎం విన్నారని.. ప్రైవేటు హ్యాకర్లతో ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని చెప్పడం ద్వారా ప్రభుత్వంపై మంత్రుల్లోనూ అనుమానాలు రేకెత్తించి గందరగోళ వాతావరణం సృష్టించాలనేది వ్యూహంగా చెబుతున్నారు. ఈ కారణంగానే సీఎం రేవంత్ రెడ్డిపై మంత్రులు కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేశారని.. అందువల్లే శుక్రవారం జరగాల్సిన మంత్రివర్గ సమావేశం వాయిదా పడిందని బీఆర్ఎస్ చెప్పడం కూడా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

**సంచలనంగా ఫోన్ ట్యాపింగ్**

సీఎం రేవంత్ రెడ్డి తన సహచర మంత్రుల ఫోన్లతో పాటు హీరోయిన్ల ఫోన్లు కూడా ట్యాప్ చేసి ఎవరేం మాట్లాడుకుంటున్నారో వింటున్నారంటున్న బీఆర్ఎస్ ఆరోపణల్లో వాస్తవం ఎంతుందో గానీ..తెలంగాణ రాజకీయాల్లో మాత్రం సంచలనం రేపుతోంది. బీఆర్ఎస్ లీడర్లు చేసిన ట్యాపింగ్ ఆరోపణలతో క్యాబినెట్‌లో కలకలం నడుస్తూనే ఉంది. ఇక అధికార కాంగ్రెస్ నేతల్లో కూడా ట్యాపింగ్ గుబులు టెన్షన్ పెడుతోందట. గులాబీ నేతలు చెప్తున్నట్లు నిజంగానే ట్యాపింగ్ చేస్తున్నారా.? తాము ఎవరెవరితో మాట్లాడుతున్నామో, ఎవరెవరిని కలుస్తున్నామో సీఎం రేవంత్ రెడ్డి అంతా తెలుసుకుంటున్నారా అని మంత్రులతో సహా పార్టీ లీడర్లలో కూడా అనుమానం వ్యక్తమవుతోందట. అయితే కేసీఆర్ హయాంలో జరిగిన ట్యాపింగ్ భాగోతంపై నిజాలు బయటకు రావొద్దనే..బీఆర్ఎస్ నేతలు అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని కూడా కాంగ్రెస్ కూడా కౌంటర్ ఇస్తోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య జరుగుతోన్న ఈ ఫోన్ ట్యాపింగ్ ఆటలో పైచేయి సాధించేదెవరో చూడాల్సివుందని అంటున్నారు.

# ఆ విషయంలో జగన్ ను ఫాలో అవుతోన్న కేటీఆర్!

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ మంచి స్నేహితులనే సంగతి తెలిసిందే. ఇటీవల కేటీఆర్ బర్త్ డేకి జగన్... "బ్రదర్" అని కేటీఆర్ ని సంబోధిస్తూ శుభాకాంక్షలు చెప్పారు. ఈ క్రమంలో ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న జగన్ తరహాలోనే తాజాగా కేటీఆర్ వ్యాఖ్యలు ఉన్నాయనే చర్చ మొదలైంది. ఇద్దరూ దాదాపు ఒకే మార్గంలో ప్రయాణిస్తున్నారనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

అవును... ఏపీలో జగన్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు మీడియాపైనా తీవ్ర స్థాయిలో మండిపడతారనే సంగతి తెలిసిందే. నేరుగా కొన్ని పత్రికలు, టీవీ ఛానళ్ల పేర్లు చెబుతూ విరుచుకుపడతారు. ఈ సమయంలో వాస్తవాలు ప్రజల్లోకి వెళ్లడానికి సోషల్ మీడియానే మార్గమని కార్యకర్తలకు సూచిస్తుంటారు. ఇదే సమయంలో... పోలీసులకు, ప్రభుత్వ అధికారులకూ ఘాటైన హెచ్చరికలు జారీ చేస్తుంటారు.ఈ నేపథ్యంలో తాజాగా కేటీఆర్ కూడా అటు మీడియాపైనా.. ఇటు



పోలీసులు, ప్రభుత్వ అధికారులపైనా విరుచుకుపడ్డారు. నిప్పులు చెరిగారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీ.ఎన్.ఆర్. గార్డెన్ లో నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన... అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు!ఈ సందర్భంగా... అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పలువురు అధికారులు పనిచేస్తున్నారని.. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు కేటీఆర్. తాము ఇరకాటంలో పడిన ప్రతిసారి ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ "విలీనం" అనే అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను కన్ ఫ్యూజ్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

ఇదే సమయంలో... ప్రధాన మీడియా అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. ఈ సందర్భంగా... మనకు ఉన్న ఒకే ఒక్క ఆయుధం సోషల్ మీడియా అని.. దానిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని.. ప్రజా సమస్యలను విస్తృతంగాగా సోషల్ మీడియాలో చూపించాలని కార్యకర్తలకు కేటీఆర్ ఈ సందర్భంగా సూచించారు.ఇదే సమయంలో... బీఆరెస్ నేతల వ్యక్తిత్వాలను కించపరిచే స్లాటర్ హౌస్ ల లాగా మీడియా సంస్థలు పనిచేస్తున్నాయని మండిపడిన కేటీఆర్... రీట్వీట్ చేసినందుకు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే వ్యక్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం జైల్లో పెడుతుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో... మీడియాపై విమర్శలు చేయడంలోనూ, సోషల్ మీడియాను ఉపయోగించుకోవడంలోనూ ఇద్దరు నాయకులూ ఒకే తరహా ఆలోచనలు చేస్తున్నారని అంటున్నారు పరిశీలకులు!